జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు

గద్వాల క్రైమ్, అక్టోబరు 10 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు పొందేందుకు చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. చాలా మంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం నుంచి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జాతీయ నాయకుడు రంగముని, రాష్ట్ర నాయకులు అక్బర్ భాషా, జిల్లా అధ్యక్షుడు బి. గిరిబాబు, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, వెంకటేష్, గోకరి, రాజు, ఆరగిద్దచారి, రామాంజనేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు నూతన ఒరవడి..

- నేరుగా ప్రజల వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్
- సంతోషం వ్యక్తం చేస్తున్న వృద్ధాప్య, వికలాంగ ఫిర్యాదుదారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు10 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తనదైన శైలిని కనబరుస్తున్నారు. సాధారణంగా ఎవరైనా ఫిర్యాదుదారులు వారి సమస్యను పరిష్కరించుకునేందుకు అర్జీ రూపంలోనో లేదా మౌఖికంగానో జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదు సమర్పించుకోవడం ఆనవాయితీ. కానీ మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ప్రజా వాణి నిర్వహించే రెవెన్యూ సమావేశ మందిరంలోకి నేరుగా వెళ్లకుండా తన వాహనాన్ని ముందే నిలిపివేసి అక్కడ క్యూలైన్‌లో నిల్చున్న ముసలివాళ్లు, నడవలేని వికలాంగులు, వృద్ధుల వద్దకు వెళ్లి తానే స్వయంగా వారి వద్దనుండి ఫిర్యాదులను తీసుకుని వారి సమస్యలను కూలంకశంగా ఆలకించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా వచ్చినప్పటి నుండి కొనసాగుతున్న విషయం. జిల్లా కలెక్టరే స్వయంగా తమ దగ్గరికి వచ్చి ఫిర్యాదులను అడిగి తీసుకుని మరి పరిష్కరిస్తుండడం పట్ల వృద్ధులు, వికలాంగులే కాకుండా ఇతర ఫిర్యాదుదారులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ క్యూలైన్లలో ఉన్న వారి వద్దకు వచ్చి ఫిర్యాదులు తీసుకోవడం వల్ల ముసలివారు, వికలాంగులు ఎక్కువసేపు క్యూలైన్‌లో నిలబడే అవసరం లేదు. అంతేకాక అక్కడికక్కడే అధికారులను తన దగ్గరికి పిలిపించుకుని జిల్లా కలెక్టర్ తమ సమస్యను పరిష్కరిస్తుండడం పట్ల తమ సమస్యకు అక్కడే పరిష్కారం దొరుకుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ సోమవారం నాటి ప్రజా ఫిర్యాదులలో భాగంగా 98 ఫిర్యాదులను కలెక్టర్, జిల్లా అధికారులు స్వీకరించారు. వీటన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. కిందిస్థాయిలోని అధికారులందరు కూడా ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. జాతీయ పంచాయతీరాజ్ అవార్డులకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులు తక్షణమే జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మన ఊరు- మనబడి కింద పాఠశాలలకు పెయింటింగ్, పనుల పురోగతి, అదేవిధంగా ఎఫ్‌టిఓ జనరేషన్ అంశాలపై కూడా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పనులు పూర్తయిన వెంటనే ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలని, అంతేకాక పాఠశాలలకు పెయింటింగ్ వేయడం పూర్తి చేయాలని, పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సీఈఓ జ్యోతి, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, జిల్లా అధికారులు ఉన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

విఆర్ఎ కొడుకు ఆత్మహత్యాయత్నం

తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోలు పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నం

గండీడ్, అక్టోబరు 10 ప్రభాతవార్త : మహ్మదాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మహ్మదాబాద్ మండలం, అన్నరెడ్డిపల్లి విఆర్ఎ వెంకటయ్య కుమారుడు మారుతి సోమవారం ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. గత 78 రోజులుగా సమ్మెచేసి జీతం లేకపోవడంతో కుటుంబ పోషణ భారం కావడంతో విఆర్ఎ అయిన తండ్రి అనారోగ్యానికి గురి కావడంతో కలత చెందిన కుమారుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. విఆర్ఎలు అడ్డుకుని ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. విఆర్ఎ కుమారుడు మారుతి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. తోటి విఆర్ఎలు అతడిని వారించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 78 రోజులుగా విఆర్ఎలు సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం స్పందిం చకపోవడంతో సోమవారం కార్యాలయాలకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ క్రమంలో మారుతి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం సంచలనం సృష్టించింది.

తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పెట్రోల్ పోసుకుంటున్న విఆర్ఎ కుమారుడు మారుతి ,అడ్డుకుంటున్న విఆర్ఎలు

ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త : అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్లు కె. చంద్రారెడ్డి, పద్మజారాణితో కలిసి ప్రజల నుండి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో దరఖాస్తు చేస్తే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వచ్చి తమ సమస్యలను ఫిర్యా దు రూపంలో ఇస్తారని వాటిని సంబందిత జిల్లా అధికారులు సత్వరమే స్పందించి పరిష్కారం చేయాలని ఆదేశించారు. పరిష్కారం చేయలేని అంశాలు ఉంటే ఫిర్యాదుదారులకు అక్కడే అవగాహన కల్పించాలన్నారు. మరికొన్ని పై అధికారులకు పంపించాల్సి ఉంటే ఫిర్యాదులను పంపిస్తూ ఆ కాపీని ఫిర్యాదుదారునికి సైతం పంపించాలన్నారు. ఒకే సమస్యతో ఫిర్యాదు దారుడు ఫిర్యాదు తీసుకుని పలుమార్లు వచ్చే దుస్థితి ఉండకూడదని సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు తొలి ప్రాధాన్యం ఇచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణికి 25 ఫిర్యాదులు వచ్చాయని వాటి పరిష్కారానికి సంబందిత శాఖలకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. త్వరగా పరిష్కరించకుండా పెండింగ్‌లో పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- ప్రజావాణికి జిల్లా అధికారులే హాజరు కావాలి
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, అక్టోబరు 10 ప్రభాతవార్త : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ఒకింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులే హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన వారి నుండి అర్జీలు స్వీకరించారు. సమస్యలు తెలిపేందుకు వచ్చిన వారి సమస్యలను ఓపికగా వినాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు కాకుండా జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పంపడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో తాము ఏమైనా పని,పాట లేకుండా కూర్చున్నామా అని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. 20 మండలాల్లో ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు మినహా మిగతా శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా అధికారి హాజరు కానిపక్షంలో తదుపరి క్యాడర్ అధికారి, లేదా సూపరింటెండెంట్ మాత్రమే హాజరు కావాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈసందర్భంగా 25 అర్జీలు అందాయన్నారు. వీరంతా నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలు వివరించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్, సిపిఓ భూపాల్‌రెడ్డి, పిడిడి ఆర్డీఎ నర్సింగ్‌రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

కోయిల్‌సాగర్‌కు మళ్లీ పోటెత్తిన వరదనీరు..!

- 4 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల - పెరిగిన కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ఉధృతి - పూర్తి స్థాయికి చేరిన నీటి నిల్వ

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు 4 షెట్టర్లను తెరచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

దేవరకద్ర రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త: వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌కు మళ్లీ వరద ఉధృతి సోమవారం హోరెత్తింది. దీంతో సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్టు 4 షెట్టర్లను రెండుఫీట్ల ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. వరద నీరు గణనీయంగా ప్రాజెక్టులోని వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులోని వచ్చి చేరే నీటి ఉధృతి పెరుగుతుంది తప్ప తగ్గడంలేదు. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి. అయితే ముందు జాగ్రత్తగా ఈ షెట్టర్లను తెరిచారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి అంచనాలకు మించి వచ్చి చేరుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రస్తుతం దానికి సమానంగా ప్రాజెక్టులో నీరు 32.5 ఫీట్లకు వచ్చి చేరింది. అయితే ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి స్థాయికి చేరడంతో ప్రాజెక్టు షెట్టర్లను సంబందిత అధికారులు తెరచి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుడటంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి అధికంగానే వచ్చి చేరడం మళ్ళీ ప్రారంభమైంది. దీంతో ప్రాజెక్టులో త్వరగా నీటి స్థోమత పెరుగుతుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా..

కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా గత కొన్ని రోజులుగా ఆయట్టుకు నీటి సరఫరా కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఆయకుట్టకు నీటి సరఫరాను అలాగే కొనసాగిస్తున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్‌ను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉధృతి గణనీయంగా పెరిగింది. వాగు నిండా నీరు వెళ్తుంది.

పెన్షన్లు ఇవ్వాలని రోడ్డెక్కిన వృద్ధులు..

రాస్తారోకో లో వృద్ధులకు మద్దతు సీపీఎం, సీపీఐ, టీడీపీ ప్రజాపంథా పార్టీలు మద్దతు..

భారీగా ట్రాఫిక్ జామ్..అధికారుల హామీతో ఆందోళన విరమణ..

అమరచింత, అక్టోబర్ 10 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వృద్ధులకు, వికలాంగులు, బీడీ కార్మికులకు, వితంతువులు, ఒంటరి మహిళలకు అందిస్తున్న పెన్షన్లు గత రెండునెలలుగా రావడంలేదని పెండింగ్‌లో ఉన్న 2నెలల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో రోడ్డుపై 2గంటలు రాస్తారోకో నిర్వహించారు. పెన్షన్ దారులకు మద్దతుగా సీపీఎం, సీపీఐ, టీడీపీ, సీపీఐ(ఎమ్-ఎల్) ప్రజాపంథా పార్టీల నాయకులు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఒంటరి మహిళల కు బీడీ కార్మికులకు ప్రతినెల ఇవ్వాలని పెన్షన్లు 2నెలలుగా ప్రభుత్వం లేదని పెన్షన్లు రాకపోవడం వల్ల పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం 2నెలల పెన్షన్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు,పోలీసులు ఆందోళన కారులతో మాట్లాడి 2రోజులలో పెన్షను ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రాస్తారోకో వల్ల ట్రాఫిక్ జామ్ అయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్, అజయ్, అబ్రహం, శ్యాంసుందర్, భక్తి, పెద్ద బాలరాజు, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆందోళన చేస్తున్న వృద్ధులు

అందోళన విరమింపజేస్తున్న పోలీసులు, అధికారులు

గట్లఖానాపూర్ లోని గ్రామ కంఠం భూమి ఆక్రమణపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు...

కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

పెద్దమందడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త: 15 రోజులుగా గట్లఖానాపూర్‌లో ఒక ప్రజాప్రతినిధి గ్రామ కొంత భూమిని ఆక్రమించాలని అక్కడ ఉన్న నిర్మాణాలను రాత్రికి రాత్రి జేసీబీ తో ధ్వంసం చేస్తుంటే ప్రజలు అడ్డుకొని కాపాడడం జరిగింది. కానీ వారిపై ప్రజలు ఫిర్యాదు చేయగా ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం, దొడ్డిదారిన అధికారులు ఆ స్థలాన్ని ఆ ప్రజాప్రతికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజలు ఆందోళన చేస్తూ గత 15రోజులుగా ఈ అధికారి చర్యలు తీసుకోకపోతే అచలపక్ష ఐక్యవేదిక ను ఆశ్రయించారు. గత రెండు రోజులు క్రింద అచలపక్ష ఐక్యవేదిక గట్టఖానాపూర్ వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి ఆందోళన చేయడం జరిగింది. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కొందరు దాతలు అప్పటి సర్పంచ్, ఎంపీటీసీ సమక్షంలో గ్రామపంచాయితీ కి దాదాపు 500 గజాల స్థలాన్ని ఇవ్వడం జరిగిందని, ఆతరువాత జన్మభూమి డబ్బులతో రూ.7లక్షల50వేల పనికి ఆహారం పథకం ద్వారా పని చేయడం జరిగింది. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో నిదురలేమిటో ఆగిపోవడం జరిగింది. అప్పటినుండి అలాగే ఉన్న ఆభవనం నిర్మాణాన్ని ఒక ప్రజాప్రతినిధి ఆక్రమించుకొని దాని సొంతం చేసుకోవాలని ఆలోచనతో ధ్వంసం చేయడంతో ప్రజల ఆందోళనను గమనించి సోమవారం ప్రజావాణిలో దాని కాపాడాలని అలాగే ధ్వంసం చేసిన ఆ పనికి సంబందించిన డబ్బులను రికవరి చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగింది. అలాగే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకొని త్వరగా అక్కడ మహిళా యువత కమిటీ హాలు ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ద్వారా, మంత్రి ని అచలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేష్, గట్లఖానాపురం, మాజీ ఎంపీటీసీ జంగన్న, మాజీ సర్పంచ్ వెంకటేష్, శ్రీనివాసులు, రామ్‌సింగ్, లోకా రెడ్డి బాబురెడ్డి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

విఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం విఆర్ఎల ఆందోళన..

తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఎలు

కార్యాలయానికి తాళం వేసి ధర్నా చేస్తున్న వీఆర్ఏ లు

కార్యాలయం దిగ్బంధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న విఆర్ఎలుల

గండీడ్, అక్టోబరు 10 ప్రభాతవార్త : గండీడ్ మండల పరిధిలోని విఆర్ఎలు తమ సమస్యల పరిష్కారం కోసం గత 78 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విఆర్ఎలు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విఆర్ఎలకు పేస్కేల్, తమ సమస్యలను పరిష్కరిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన నేటికి నెరవేరడం లేదని వారు విమర్శించారు. మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని విఆర్ఎలు ముట్టడించారు. 78 రోజుల నుండి ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆగ్రహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విఆర్ఎలు, తహసిల్దార్ కార్యాలయం చేరుకుని కార్యాలయానికి తాళం వేసి రెండు గంటల పాటు బైఠాయించారు. కార్యాలయంలో పనులను స్తంభింపజేశారు. తక్షణమే రెగ్యులరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. పేస్కేల్ అమలు పరచాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, విఆర్ఎలు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.

జల్లాఘణపురంలో.. మండల కేంద్రంలోని తహసిల్దార్, కారాలయానికి సోమవారం వీఆర్ఏ లు తాళం వేసి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా పేస్కేలు అందించి వీఆర్ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అర్హత గల వీఆర్ఏ లకు పదోన్నత కల్పించాలని డిమాండ్ చేశారు. వృద్ధులైన వీఆర్ఏ ల ఉద్యోగ విరమణ చేయించి రిటర్మెంట్ లోని అన్ని ప్రయోజనాలకు కల్పించాలని అన్నారు. వృద్ధ వీఆర్ఏ ల కుటుంబ సభ్యులకు రెవెన్యూశాఖలో ఉద్యోగం కల్పించాలని అన్నారు. రెవెన్యూశాఖలో వీఆర్ఏ ల కు పని కల్పించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలని ఆకాంక్షించారు. వీఆర్ఏ లను తహసిల్దార్ కార్యాలయాల్లో, గ్రామాల్లో 24 గంటలపాటు పని చేయించుకొని సమ్మెసమయంలో రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల్లోని ప్రభుత్వ ఉద్యోగులు మద్దతుగా నిలవాలని కోరారు. 78 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు వీఆర్ఏల వైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకరమన్నారు. తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలకు న్యాయం చేయాలంటూ నినదించారు. తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేయడంతో 2గంటల పాటు విధులు నిర్వహించడానికి వచ్చి రెవెన్యూ అధికారులు ఎండలో నిరీక్షించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ పరమేష్, ఎస్ఐ వెంకటేష్ గౌడ్, వీఆర్ఏల సమస్యలనుపై అధికారుల దష్టికి తీసుకెళ్తామని వీఆర్ఏలను బుజ్జగించి తహసిల్దార్ కార్యాలయం గేటును తెరిపించారు. వీఆర్ఏలు డిప్యూటీ తహసిల్దార్ పరమేష్ కు సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు యాదయ్య, శేషయ్య, అంజమ్మ, సునిత, నరేష్, శ్రీనివాసులు, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో... రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ లకు పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ముందు ధర్నా చేశారు. విధులకు హాజరవుతున్న కార్యాలయ సిబ్బందిని లోపలికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల మండల అధ్యక్షులు మహిమూద్, మునిస్వామి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని గత 78రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేయడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్ఏ లకు ఇచ్చిన పేస్కేలు నుఅమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, విష్ణు, నారాయణ, శ్రీను, వెంకటన్న, ఆశన్న, గోవర్ధన్ వీరితోపాటు మండల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన వీఆర్ఏ లు

డిప్యూటి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏ లు

ఉప్పునుంతలలో... తెలంగాణ రాష్ట్ర విఆర్ఎల జెఎసి పిలుపు మేరకు రిలే దీక్షలు 78వ రోజుకు చేరాయి. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని దిగ్బందం చేసి కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని లేకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో మండల విఆర్ఎలు పాల్గొన్నారు.

సాయుధ పోరాట కవి సుద్దాల

బిజినేపల్లి,అక్టోబర్10 ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఒక చేతితో పెన్ను మరో చేతితో గన్ను పట్టి తన మాట ఆటపాటలతో ఊపిరిలూదిని సాయుధ పోరాట కవి సుద్దాల హనుమంతు ఆని ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ కోనియాడారు.సోమవారం మండల పరిధిలోని గంగారం గ్రామ ఉన్నత పాఠశాలలో సుద్దాల 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళ ఆర్పించారు.ఆనంతరం ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను ఆంతమొందించి దోరల ఆనిచి వేతకు గురవుతున్న వారిని విముక్తి చేయాడానికి ప్రజా కళా రూపాలతో గోల్ల సిద్దుల హరికథ పట్టల దోర నాటకాల రూపాలలో ప్రజలను సిద్ధంచేసిన కళాసైనికుడు సుద్దాల హనుమంతు ఆని గుర్తుచేశారు.ఓక వైపు పాటలు రాస్తూ పాడుతూ ప్రజలను చైతన్య పరుస్తూ కమ్యూనిష్ట్ పార్టీ కార్యదర్శిగా కవిగా కళాకారుడిగా ఉధ్యమ నేతగా తన కళాన్ని గళాన్ని వినిపించి సాయుధ పోరాటంలో రజాకార్లు ప్రజల ప్రాణాలను దోచుకుపోతుంటే దెబ్బకు దెబ్బ పాటగా మలిచిన గోప్ప కవి సుద్దాల ఆని కోనియాడారు.ఆలాంటి గోప్ప వ్యక్తిని నేటి పౌరులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదర్,ఉపాధ్యాయులు సురేష్,రత్నశేఖర్,రాజప్ప,యాకుబ్‌ఆలి, మహ్మద్,కురుమయ్య,రమాదేవి,ఇందుమతి,ప్రకాష్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారీ మాంసం దుకాణాల విధానాన్ని వెనక్కి తీసుకోవాలి..

వీపనగండ్ల,అక్టోబర్10ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ రోజు నుండి సర్కారీ మాంసం దుకాణాల విధానాన్ని తీసుకురావడం జరుగుతుందని ప్రకటన ఇవ్వడం శోచనీయమని ఆ ప్రక టనతో ఆరెకటికలకు కులవృత్తి లేకుండా ప్రభుత్వం చేయడమే వ్యవస్థాపక అధ్యక్షుడు భూంపల్లి జి.ఆ శోక్ డిమాండ్ చేశారు. త్వరలో సర్కారీ మాంసం దుకాణాలు మార్కెట్లోకి రానున్నాయని బతుకమ్మ పండుగరోజు ప్రభుత్వం పత్రికా ప్రకటన చేయడం దారుణమని దీన్ని వీపనగండ్ల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు హెచ్ శివాజీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ ప్రకటనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని ప్రతిపక్షాల మద్దతుతో ఉద్యమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హెచ్.రాఘవేంద్ర మండల ఉపాధ్యక్షుడు ఎం.శంకం, గౌరవ అధ్యక్షుడు బాలాజీ, గౌరవ సలహాదారుడు హెచ్.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాని తాళం వేసిన విఆర్ఎలు

బిజినేపల్లి,అక్టోబర్10 ప్రభాతవార్త: వీఆర్ఏలు గత 78 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకుపోవడంతో వీఆర్ఏల సంఘం రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు ధర్నా నిర్వహించి కార్యాలయానికి తాళం వేసి తమ నిరసన తెలిపారు,ఈ సంధర్భంగా వీఆర్ఏ జేఏసీ సంఘం మండల ఆధ్యక్షుడు సలేశ్వరం మాట్లాడుతూ వీఆర్ఏల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని 78 రోజులుగా సమ్మె చేస్తుంటే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.పే స్కేల్ వేంటనే విడుదల చేయ్యాలని,ఆర్హులైనవారికి ప్రమోషన్‌లు కల్పించాలని.55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులను తీసుకోవాలని,మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉధ్యోగ ఆవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సాయి,కోండల్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

పోలికి చెరువును పరిశీలించిన ఎంపీపీ మామిళ్లపల్లి..

పాన్‌గల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పోలికి చెరువును నీటిపారుదలశాఖ డిప్యూటీ ఈఈ వెంకటరమణమ్మ తో కలిసి ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుంచి వరద నీరు చేరుకొని పోలికి చెరువు అలుగుపారుతున్న విషయం తెలుసుకున్న ఆయన సంబందిత శాఖ అధికారులతో చెరువులు పరిశీలించారు. గతంలో అలుగుకట్ట మరమ్మతు పనులు చేపట్టాలని సూచించినప్పటికీ మరమ్మతు పనులు ఎందుకు చేయలేదని అధికారులను ఎంపీపీ ప్రశ్నించారు. అలుగుకట్ట మరమ్మతు పనులు చేయని కారణంగా చెరువులో మూడు ఫీట్ల నిలువ నీరు దిగువ ప్రాంతానికి వృద్ధాగా వెళ్తుందని ఆయన అధికారుల దృష్టికీ తీసుకువచ్చారు. అలుగు పారడం తగ్గిన వెంటనే తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు గిరిధరరావు వెంకటయ్య, తెరాస నాయకులు దశరథ నాయుడు, సింగిల్‌విండో డైరెక్టర్ బాలరాజు, మాజీ డైరెక్టర్ తిరుపతయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఉమర్

నారాయణపేట,అక్టోబరు 10 ప్రభాతవార్త : మానసిక రోగులు, మానసిక వైకల్యం ఉన్న వారు తమ వైకల్యాన్ని బాగు చేయించుకునేందుకు చట్టం హక్కులు కల్పించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఉమర్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం నారాయణపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గ్రౌండ్)లో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయగా జూనియర్ సివిల్ జడ్జి పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, చిన్న తప్పు వల్ల జీవితం నాశనమైపోతుందన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని మార్కులు తక్కువ వచ్చాయని, పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని క్షణికావేశానికి గురై అఘాయిత్యం చేసుకోవద్దని, మార్కుల కంటే జీవితం ఎంతో గొప్పదని హితవు పలికారు. చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పోక్సో యాక్ట్ గురించి వివరించారు. చదువుతోపాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, హైస్కూల్ ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు యూనిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ సన్నాహక సమావేశం

మక్తల్,అక్టోబరు 10 ప్రభాతవార్త : నేడు మంగళవారం ఉదయం 10.30 గం.లకు భారత్ జోడో మక్తల్ నియోజకవర్గ సన్నాహక సమావేశం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించబడుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2 గం.లకు అసెంబ్లీ భారత్ జోడో సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి సెక్రెటరీ, క్రమశిక్షణ కమిటి ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, ఏఐసిసి సెక్రెటరీ డా. ఎస్ఎ సంపత్‌కుమార్, మాజీ ఎంపి డా.మల్లురవి, డిసిసి అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

మక్తల్,అక్టోబరు 10 ప్రభాతవార్త : మక్తల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా మల్లికార్జున స్వామి బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. మున్సిపల్‌లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఏవైనా అనుకోని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అదేవిధంగా మున్సిపల్ పరిధిలో ఉండే ప్రజలందరికి ఎలాంటి సమస్యలు ఉన్నా ఖచ్చితంగా తీర్చే విధంగా చొరవ చూపాలని మక్తల్ మున్సిపాలిటీ ఒక మోడల్ మున్సిపాలిటీగా తయారు చేయడం కొరకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే కమిషనర్‌కు సూచించారు. కార్యక్రమంలో మక్తల్ మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, సాలం తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన ఎట్టి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు. కార్యక్రమంలో అశోక్, బాల్ జంగయ్య, బాలకిష్టి, ఆంజనేయులు, శేఖర్, బండి సుదర్శన్, ఫౌండేషన్ సభ్యులు కేశమల్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

చివరి చూపు ఆశ కోల్పోయిన తల్లిదండ్రులకు అండగా టీటా..

- మానవత్వానికి మారుపేరు సందీప్ మక్తాల
- యుకెలో ఆత్మహత్య చేసుకున్న 19 ఏళ్ల యువకుడు
- నిబంధనలు, పలు సమస్యలతో మృతదేహం పొందలేకపోయిన తల్లిదండ్రులు
- ఆశలు వదులుకుని అంత్యక్రియలు కూడా పూర్తి చేసిన దయనీయ స్థితి
- తన దృష్టికి రాగానే స్పందించి ఎన్నారై చాప్టర్‌తో కలిసి చొరవ తీసుకున్న సందీప్ మఖ్తల
- ఉచిత అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించి యుకె నుంచి స్వగ్రామానికి భౌతిక కాయం చేరవేత

సాయిరెడ్డి (ఫైల్)

మక్తల్,అక్టోబరు 10 ప్రభాతవార్త : వ్యక్తిగత కారణాలతో యుకెలో ఆత్మహత్య చేసుకున్న ఓ విద్యార్థి ఓవైపు... నిబంధనలు సహా వివిధ కారణాల వల్ల కుమారుడిని చివరి చూపు కూడా చూసుకోలేక మృతదేహం దక్కుతుందనే ఆశ కోల్పోయి సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా చేసేసిన తల్లిదండ్రులు మరోవైపు. ఇలాంటి ఘటనలు ఎవరి హృదయం అయినా ద్రవించేలా చేస్తాయి. కానీ సహాయం చేయాలంటే ఎన్నో అడ్డంకులు. అయితే విద్యార్థి ఆకస్మిక మరణం, ఆ కుటుంబం బాధపడుతున్న నేపథ్యంలో టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మఖ్తల, టీటీ యూకే చాప్టర్ సంయుక్తంగా కృషిచేసి దసరా పండగ రోజు కూడా వివిధ విభాగాలతో సమన్వయం చేసుకుని ఆ యువకుడి భౌతికకాయం తల్లిదండ్రులకు దక్కేలా చేశారు. సూర్యపేట జిల్లా మేళ్లచెరువు మండలం దొండపాడు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి సాయిరెడ్డి (19) యూకెలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. వివిధ కారణాల వల్ల సెప్టెంబరు 20వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే, స్థానిక నిబంధనల కారణంగా మృతదేహానికి తగు ప్రక్రియలు పూర్తిచేయడం, స్వగ్రామంలోని తల్లిదండ్రులకు అందించడంలో సమస్యలు ఎదురయ్యాయి. దాదాపు 20 రోజులపాటు ఎదురుచూసి సంప్రదాయం ప్రకారం దశదినకర్మ వంటి కార్యక్రమాలు పూర్తి చేశారు. అయితే టీటా ఎన్నారై యూకే చాప్టర్ ద్వారా ఈ విషయం తెలుసుకుని తల్లిదండ్రుల పరిస్థితిని ఆలోచించి చలించిపోయిన టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మఖ్తల, టీటా యూకె చాప్టర్ హితేష్ బిక్కుమండ్ల, యూకె స్థానిక ఉత్సవ కమిటి ప్రతినిధి వేణు పొట్లూరి కలిసి భారతదేశానికి చెందిన ఎంబసీ, స్థానిక ప్రభుత్వంతో కో ఆర్డినేషన్ కార్యక్రమాలు చేపట్టారు. అయితే, యూకెలో ఎంబసీ కార్యక్రమాలు పూర్తయినప్పటికి, స్థానికంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వైద్యుడి అంగీకారం లేకపోవడంతో మృతదేహం అప్పగింతలో ఆలస్యం జరిగింది. దసరా పండగకు కుటుంబంతో గడుపుతున్న సమయంలోనూ కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రుల పరిస్థితిని అర్థం చేసుకుని ఎయిర్‌పోర్టు అధికారులు తెలంగాణ రాష్ట్ర ఎన్నారై విభాగం సహా యూకె ఎంబసీ వారితో సందీప్ మఖ్తల, టీటా ఎన్నారై యూకే చాప్టర్ సమన్వయం చేసి మృతదేహం తల్లిదండ్రులకు అందేలా కృషి చేసింది. యువకుడి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించి మృతదేహాన్ని పంపించారు. తమ కుమారుడిని చివరి చూపు కూడా చూసే అవకాశం దక్కదని ఆశలు వదులుకుని అంతిమ కార్యక్రమాలు పూర్తి చేసిన దశలో టీటా ద్వారా తమకు కడచూపైనా దక్కిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందప్ మఖ్తల మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి కెటిఆర్, ఎన్నారై విభాగం అధికారి చిట్టిబాబు, యూకేలోని అధికారులు, భారత ఎంబసీ విభాగం వారికి కృతజ్ఞతలు తెలిపారు. యూకెలో కన్నుమూసిన స్థానిక యువకుడి తల్లిదండ్రుల బాధ తమను కలిచివేసిందని, అందుకే టీటా ఎన్నారై చాప్టర్ సమన్వయంతో స్వల్ప వ్యవధిలో మృతదేహం స్వగ్రామానికి చేరేలా కృషి చేశామని వివరించారు. టీటాకు చెందిన ఎన్నారై శాఖలు స్వగ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటుగా ఇలాంటి మానవతా కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకోవడం సంతృప్తిని కలిగిస్తున్న అంశమని వెల్లడించారు. గ్రామాల్లో విద్యా, వైద్యం, నైపుణ్యం అభివృద్ధి వంటి అంశాల్లోనే కాకుండా ఇలాంటి సామాజిక బాధ్యత సంబంధం విషయాల్లో క్రియాశీలకంగా ఉండడం వల్ల పలువురికి మేలు జరుగుతోందని తెలిపారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని వైన్‌షాప్ యజమానులు..

-ఆమ్యామ్యాలతో సరిపుచ్చుకుంటున్న ఎక్సైజ్ అధికారులు -బెల్ట్ షాపులో మద్యం ఫుల్, వైన్ షాపులో నిల్లు

ఉప్పునుంతల, అక్టోబరు 10 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పునుంతల, వెల్టూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం నడుపుతున్న వైన్‌షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కుతున్న తెల్కపల్లిలో ఉన్న ఎక్సైజ్ అధికారులు వైన్‌షాపు యజమానుల నుంచి మామూళ్ల వసూళ్ల వరకే పరిమితం అయ్యారు. మద్యం షాపులో దొరకని మద్యం బెల్ట్‌షాపులో లభ్యమవుతుంది. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు బంద్ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఉప్పునుంతల మండలం తెల్కపల్లి ఎక్సైజ్ డివిజన్ పరిధిలో ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. మద్యం షాపులను నడుపుతున్న వారికి అధికార పార్టీ ప్రతినిధి అండదండలు భారీగా ఉన్నాయి. మమ్మల్ని ఎవరూ ఏమి చేయలేరని యాజమాన్యం ఎదురు సమాధానమిస్తున్నారు. అడిగిన మద్యం ఇవ్వకుండా మా దగ్గర లేదు అని సమాధానం ఇస్తుంటారు. మరి ముఖ్యంగా మద్యం షాపుల్లో నకిలీ మద్యం రాజ్యమేలుతుంది. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, వారు అమ్మిన మద్యమే తీసుకోవాల్సి వస్తుందని, దసరా పండగ రోజును మద్యం షాపులు బంద్ చేశారు. ఇంత జరుగుతున్న తెల్కపల్లి ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడం పట్ల భారీగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మద్యం యజమానులపై మండల ప్రజలు హైదరాబాద్‌లోని నాంపల్లి ఉన్న ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో సంప్రదించి వారు అమ్మే మద్యం వివరాల పట్ల కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తూ విజిలెన్స్ అధికారులను సంప్రదించేందుకు వెళ్లనున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం విక్రయాలు జరుపుతున్న షాపులపై దాడులు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తీసుకుని స్థానిక ఎక్సైజ్ అధికారుల నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జర్నలిస్టు సమస్యల పోరాటానికి సంఘీభావం..

సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్‌రావు

జర్నలిస్టుల సమస్యల పోరాటానికి మద్దతు తెలిపిన సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్‌రావు

గద్వాల క్రైమ్, అక్టోబరు 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు ప్రతినిత్యం సమాచారం అందిస్తూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యవంతులుగా చేస్తూ రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న వివిధ రకాల సంఘటనల గురించి నిత్యం సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు సోమవారం ఉదయం చేసిన వారి ర్యాలీకి, న్యాయమైన డిమాండ్లకు మేము సంఘీభావం మద్దతు తెలియజేస్తున్నామన్నారు. వారు చేస్తున్న సేవలు జీతము లేని జర్నలిస్టుగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. వర్కింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు నెలకు గౌరవ వేతనం ఉండాలని, వారు ఉండడానికి కుటుంబ సభ్యులకు డబుల్ బెడ్‌రూం కేటాయించాలని, ఉద్యోగ నిర్వహణలో ఏదైనా మరణం సంభవిస్తే, వారికి కనీసం పది లక్షల భీమా సౌకర్యం కల్పించాలని సీనియర్ సిటిజన్ తరపున వారికి మద్దతు ఇస్తూ మీ ద్వారా ప్రభుత్వానికి న్యాయమైన కోరికలు అందేటట్లు చూడాలని కోరారు.

కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

సీఐటీయు జిల్లా సమాయ కార్యదర్శి ఆర్.ఎన్ రమేష్

మండల సభలో మాట్లాడుతున్న ఆర్.ఎన్.రమేష్

అమరచింత,అక్టోబర్ 10 ప్రభాతవార్త: అసంఘిత రంగాలలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను పూర్తిగా హరిస్తున్నాయని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్ రమేష్ అన్నారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో ముదిరాజ్ భవనంలో సీఐటీయు మండల సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కనీస వేతనం జీఓ అమలు చేయాలని ఎన్నో ఎళ్లుగా ఉద్యమాలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కుట్ర పన్నుతుందని ఆయన విమర్శించారు. అంగన్వాడీ ఆశవర్కర్లను కనీసవేతనం అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇన్సురెన్సు కల్పించాలని. కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధనకై కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జీ.ఎస్ గోపి, సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్, ఎం.ప్రభాకర్, ఎస్.అజయ్, ఎం.నాగేంద్రమ్మ, బుచ్చన్న, శాంతమ్మ, సంధ్య, పి.వెంకటేష్, ఆకాశవాణి, హరికృష్ణ, ఎస్.రమేష్, ఎస్.ప్రకాశం, టీ.వీ.వెంకటన్న, గోపి, రాము, తదితరులు ఉన్నారు.

కార్యకర్తలను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలకు తెరాస ఆదర్శం..

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం

పాన్‌గల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త: నమ్మిన సిద్దాంతం కోసం పనిచేసిన కార్యకర్తను కాపాడుకోవడంలో తెలంగాణ రాష్ట్ర సమితి మిగతా రాజకీయ పక్షాలను ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కేతెపల్లి గ్రామానికి చెందిన ఒరే అనురాధ కుటుంబానికి సోమవారం ఎమ్మెల్యే బీరం తన నివాసంలో రూ.2లక్షల ఇన్సూరెన్సు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు టీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు సాధారణ సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్సు పథకం మొదట ప్రారంభించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ నే అని అన్నారు. క్రియాశీల రాజకీయాలలో ఉంటూ ప్రమాదవశాత్తు జరగకూడదని జరిగినప్పుడు ఆ కుటుంబం వీధిన పడకూడదన్న సంకల్పంతో టీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలో చేరిన వారందరికి ఇన్సూరెన్సు సదుపాయాన్ని కలుగ చేసారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. భవిష్యత్ ను ఆలోచించే సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్సు సదుపాయాన్ని కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే బీరం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ ను ఆలోచించే సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్సు సదుపాయాన్ని కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే బీరం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు పాల్గొన్నారు.

విఆర్ఎలకు బియ్యం పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ రాములు

వ్యాపార వేత్త రాములును సన్మానిస్తున్న విఆర్ఎలు

బియ్యం పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ రాములు

కోయిల్‌కొండ,అక్టోబరు 10 ప్రభాతవార్త : సమస్యల పరిష్కారం సాధన కోసం నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న మండల విఆర్ఎలకు మండల పరిధిలోని వింజమూరు గ్రామ మాజీ సర్పంచ్, వ్యాపార వేత్త కుమ్మరి రాములు మండల కేంద్రమైన కోయిల్‌కొండలో సోమవారం బియ్యం పంపిణీ చేశారు. విఆర్ఎలు నిర్వహిస్తున్న సమ్మె దీక్షా శిబిరానికి ఆయన చేరుకుని 60 మంది విఆర్ఎలకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 రోజుల పాటు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న విఆర్ఎలకు ప్రభుత్వ వేతనాలు లేక వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవాలనే సంకల్పంతో నాకు తోచిన సహాయంగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. విఆర్ఎలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో విఆర్ఎలకు అండగా నిలబడతానన్నారు. కార్యక్రమంలో జిల్లా విఆర్ఎల జెఎసి ఛైర్మన్ రాంచంద్రయ్య, కో ఛైర్మన్ కె. యాదగిరి, మండల విఆర్ఎల సంఘం అధ్యక్షుడు భీమన్న, నాయకులు ఆనంద్, బి. సురేష్, కృష్ణ, హనుమంతు, వెంకటయ్య, సంధ్య, యాదమ్మ, వెంకట్రాములు, గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1619 ధర పలికిన క్వింటాల్ హంసధాన్యం

రూ.6370 ధర పలికిన క్వింటాల్ ఆముదాలు

దేవరకద్ర రూరల్,అక్టోబరు 10 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం రైతులు 36 క్వింటాళ్ళ హంసధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యం అత్యంధికంగా ధర రూ.1619 పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1582 ధర పలికింది. అలాగే 40 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యదికంగా రూ.6370 ధర పలికింది, అలాగే అతి తక్కువగా రూ.6259 ధర పలికిట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన ర్యాలీ..

పెబ్బేరురూరల్,అక్టోబర్10 ప్రభాతవార్త: పెబ్బేరు మండల కేంద్రంలో ఉన్న స్థానిక సబ్‌స్టేషన్ పోస్ట్ ఆఫీస్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలైన లైఫ్ ఇన్సూరెన్స్ గురించి, గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ లాంటి ఇన్సూరెన్సులు, పొదుపు పథకాలు అయిన ఆర్‌డీ, ఎస్‌బీ, సుకన్య సమృద్ధి అకౌంట్ ల గురించి పెబ్బేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలక

పోలీస్టేషన్ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలి

- సహాయం కోసం 100కు డయల్ చేయండి - ప్రజావాణిలో జిల్లా ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్, అక్టోబర్, 10, ప్రభాతవార్త: పోలీస్టే షన్‌లలో పని చేసే సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లు అన్నారు. ఆపద సమయంలో ప్రతి ఒక్కరు డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బాధితుల నుంచి వినతులను ఎస్‌పి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలను విన్న ఎస్‌పి సంబంధిత అధికారులను పరిష్కరించేలా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని అదేశాలను జారి చేశారు. గుప్త నిధులు లభిస్తాయని నమ్మించి తన పెద్ద కుమారుడితో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తుల నుంచి డబ్బులు ఇప్పించాలని నవాబుపేటకు చేందిన ఓ కుటుంబం ఎస్‌పి ఫిర్యాదు చేశారు, కోయిలకొండ లింగాల మండలాలకు చెందిన మహిళలు భర్తల వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు అదేశాలు జారీ చేశారు. అదే విధంగా భూతగాదాలు, వేర్వేరు సమస్యలపై కలిసిన ప్రజలతో ఎస్పఇ మాట్లాడారు. చట్ట ప్రకారం తగు న్యాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పఇ మాట్లాడుతూ. గుర్తు తెలియని వ్యక్తుల పరిచయాలు మంచిది కాదని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరగాళ్ల మోసగాళ్లకు గురై డబ్బులు కోల్పోతే వెంటనే 1930 కాల్ చేసి వివరాలు తెలపాలని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పిల్లలను చేరువులు, వాగులు, నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వరాదని, ఈత రాకపోవడంతోనే కాకుండా నీటి ఉధృతి వలన ఈత వచ్చిన వారికి కూడా ప్రాణాపాయం ఉంటుందన్న విషయం గురించి యువత, పిల్లలకు కుటుంబ సభ్యులు నిరంతరం అవగాహన కలిగించాలని ఎస్‌పి తెలిపారు.

మృతుని కుటుంబానికి పలువురి పరామర్శ...

కల్వకుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ రోడ్డులోని మడేలయ్య ఆలయం వెనుక భాగంలోని నీటి మడుగులో పడి ము న్సిపాలిటికి చెందిన చాకలి రాజు మృతి చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వ చ్చింది. మున్సిపల్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడు కల్లో పాల్గొని వస్తుండగా ఆలయం వెనుక భాగంలో ఉన్న నీటి గుంతలో ప్ర మాదవశాత్తు పడి మృతిచెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ము న్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనం ద్‌కుమార్‌లు వేర్వురుగా కుటుం బ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంఘటన స్థలానికి పోలీ సులు విచ్చేసి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆనంద్‌కుమార్‌లు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించి మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, సతీష్, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరా జు, నాయకులు కిశోర్‌రెడ్డి, పోలీస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం చేసిన గౌడసంఘం సభ్యులు..

పెద్దమందడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక పేద కుటుంబానికి గౌడ సంఘం సభ్యులు మానవత్వంతో ఆర్థిక సాహాయం చేశారు. మండల పరిధిలోని జగత్పల్లి గ్రామానికి చెందిన వినోద్ గౌడ్ అనారోగ్య కారణాలతో కొన్ని నెలల కింద మరణించాడు. ప్రస్తుతం వినోద్ భార్య లావణ్య పక్షవాతం రావడంతో వైద్యఖర్చులకు ఇబ్బంది పడుతున్న కుటుంబాన్ని గుర్తించిన జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.30వేల ఆర్థిక సాహాయం చేసినట్లు జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లాలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ పేదరికంలో ఉన్న గౌడ కుటుంబాలను అందరి సహాయ సహకారాలతో ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రామన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, స్టేట్ సెక్రటరీ అక్కల నరేందర్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ పురేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ గౌడ్, సంగమేశ్వర్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి..

వనపర్తి జూనియర్ సివిల్ జడ్జి జానకి

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: న్యాయస్థానాలలో లోక్‌అదాలత్ ద్వారా అమలవుతున్న ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని వనపర్తి జూనియర్ సివిల్ జడ్జి జానికి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజావైద్యశాల మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ న్యాయస్థానాలలో రూ.3లక్షల లోపు ఆదాయం ఉన్న నిరుపేదలకు, వికలాంగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ తదితర వర్గాల ప్రజలకు లోక్‌అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తున్నారని వివరించారు. అవసరమున్న వారు ఈ సేవలను పొందాలని ఆమె సూచించారు. ప్రజలకు న్యాయస్థానాలు చట్టాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉంటే ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎమ్ఎ) జిల్లా అధ్యక్షుడు డా.మురళీధర్ మాట్లాడుతూ లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో చేపట్టే అవగాహన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణయ్య, త్రినాథ్, ఖలీల్ పాష, తిరుపతయ్య, పసుపుల కవిత, కార్యనిర్వహకురాలుసచకేంద్ర, లోక్‌అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను పరిశీలించి, జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఆశీశ్‌సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్ తో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, జాప్యం లేకుండా వెంటనే పరిస్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంద్వారా దరఖాస్తుదారుల నుండి (22)ఫిర్యాదులను వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్ గోవిందు కుటుంబాన్ని ఆదుకోవాలి

మహబూబ్‌నగర్ టౌన్ 10 అక్టోబర్ ప్రభాతవార్త: మానసిక ఒత్తిడికిగురై ఆదివారం రాత్రి మరణించిన గ్రామ పంచాయతీ వర్కర్ గోవిందు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ సోమవారం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెలి కురుమూర్తి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడియాల మోహన్, వెంకటేష్‌గౌడ్ సోమవారం డీపీఓకు వినతి పత్రం ఇచ్చారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం రామచంద్రాపూర్ గ్రామ పంచాయతీలో పని చేసే గోవింద్ చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించలేక మానసిక వేదనకు లోనై మృతి చెందడంతో కార్మికుని కుటుంబం వీధిన పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి గోవిందు కుటుంబానికి 10లక్షల భీమా చేయాలని కోరారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్

నాగర్‌కర్నూల్ రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త : జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ ఆఫీసర్లు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ ఉదయ్‌కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు గాను 20 పరీక్ష కేంద్రాలలో 5,134 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వివరించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో 9 పరీక్షా కేంద్రాలు, కల్వకుర్తిలో ఐదు పరీక్ష కేంద్రాలు, అచ్చంపేటలో మూడు పరీక్ష కేంద్రాలు కొల్లాపూర్‌లో మూడు పరీక్ష కేంద్రాలు మొత్తం 20 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులు, విద్య, మున్సిపల్, వైద్యశాఖల అధికారులు ఆయా కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీటి వసతితో పాటు కేంద్రాల్లో అవసరమైన ఫర్నీచర్, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ప్రత్యేకంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహించే ప్రభుత్వ పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ నిధులతో సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రైవేట్ సెంటర్లలో ఆయా యాజమాన్యాలు తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల భద్రత, సౌలభ్యానికి సిసి కెమెరాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో మరిన్ని నోటిఫికేషన్లు రావడంతో పాటు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, దీని దృష్ట్యా ఇప్పటి నుంచే అన్ని రకాలుగా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని వివరించారు. 10 గం.లకు జరిగే పరీక్షకు పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు 8.30 గం.లకు చేరుకోవాలన్నారు. ఈసారి ప్రత్యేకంగా బయోమెట్రిక్ ఏర్పాట్లు జరగనున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టిసింగ్‌కు తావు లేకుండా జిల్లాలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష విధులు నిర్వహించే సిబ్బంది అన్ని జాగ్రత్తలతో విధులకు హాజరు కావాలన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులు బయోమెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున 8.30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పరీక్షా సమయానికంటే 15 నిమిషాలు ముందుగానే గేట్లు మూసివేయబడుతుందని అభ్యర్థులు గమనించాల్సిందని సూచించారు. పరీక్షలు రాసే అభ్యర్థుల హాల్ టికెట్లపై ఫొటో ప్రింట్ కాకపోతే హాల్ టికెట్‌పై ఫొటో అతికించి గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయించుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి మహిళా అభ్యర్థులు కేవలం మంగళసూత్రాలు మినహా ఎలాంటి ఆభరణాలు ధరించి పరీక్షా కేంద్రాల్లోకి రాకూడదని తెలిపారు. అభ్యర్థులు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు, బంగారు ఆభరణాలతో పాటు బూట్లు, సాక్స్ ధరించి పరీక్ష కేంద్రాలకు రాకూడదన్నారు. అదేవిధంగా బ్లూ, బ్లాక్ బాల్‌పెన్నులు మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుందన్నారు. ఓఎంఆర్‌పై ఎలాంటి కొట్టివేతలు, దిద్దడాలు, వైట్‌నర్లు ఉండరాదన్నారు. పరీక్షల క్వశ్చన్ పేపర్ నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయం నుండి ఉదయం 6 గం.లకు బందోబస్తు మధ్య ఆయా పరీక్షా కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మనుచౌదరి, మోతిలాల్, అదనపు ఎస్పీ భరత్, డీఎస్పీ మోహన్‌కుమార్, డీఈఓ గోవిందరాజులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, ఎస్‌బి సిఐ శ్రీనివాసులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, ఆర్డీఓలు నాగలక్ష్మి, హనుమాన్ నాయక్, పాండునాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, మండల విద్యాధికారులు, ఆయా పరీక్షా కేంద్రాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

సమావేశానికి హాజరైన అధికారులు

రెవెన్యూ భూమిని జాయింట్ సర్వే చేసి న్యాయం చేయాలి

-పోడు భూముల కమిటికి రాయవరం గ్రామస్తుల వినతి

లింగాల, అక్టోబరు 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాయవరం గ్రామ రెవెన్యూ భూమిని రెవెన్యూ, ఫారెస్టు అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని సోమవారం రాయవరం గ్రామ సచివాలయంలో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి, ఫారెస్టు బీట్ అధికారితో కూడిన పోడు భూముల కమిటికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేదలైన భూమిలేని రైతులు ఎన్నో ఏళ్లనుంచి వంశ పారంపర్యంగా పోరం పోగు భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సర్వే నంబర్ 83లో గల 1398 పోరంపోగు భూమిలో అటవిశాఖ అధికారులు కందకాలు తీసే ప్రయత్నాన్ని గతంలో నిలిపి వేయించి ఫారెస్టు, రెవెన్యూ జాయింట్ సర్వే జరిపించాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్పందించిన లింగాల తహసిల్దార్ ఫారెస్టు, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించే వరకు కందకాలు తీయరాదని 9 జనవరి 2017లో ఉత్తర్వులు జారీ చేసిన ఇప్పటివరకు అట్టి సర్వేను నిర్వహించలేదని అన్నారు. ప్రభుత్వం గిరిజనుల పోడు భూముల సమస్యను పరిష్కరించుటకు చర్యలు చేపట్టడంతో సాగు చేసుకుంటున్న గిరిజనేతర రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గిరిజనులకు పోడు భూములను ఇవ్వడంలో ఎవరికి అభ్యంతరం లేదని, కానీ రెవెన్యూ భూమిని జాయింట్ సర్వే నిర్వహించిన తదుపరి పంపిణీ చేయాలని కోరుతూ ఉమ్మడి రాయవరం గ్రామ పంచాయతీ పరిధిలోని 138 మంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్నిపోడు భూముల కమిటికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి మోహన్‌రెడ్డి, సేవ్యనాయక్, మల్లయ్య, తిరుపతిరెడ్డి, బాలస్వామి, శివయ్య, రుక్నయ్య, చంద్రుడు, లింగస్వామి, కృష్ణయ్య, మైబు పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల కమిటికి వినతి పత్రం అందజేస్తున్న గిరిజనులు

చెంచుల జీవితాల్లో వెలుగు నింపేందుకు స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ కృషి

-ఎర్రపెంటలో స్ట్రీట్ లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు

చెంచు గిరిజనులతో స్ట్రీట్ కాజ్ ప్రతినిధులు

ఎర్రపెంటలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు, సోలార్ లైట్లు

లింగాల, అక్టోబరు 10 ప్రభాతవార్త : నాగరిక జీవనానికి దూరంగా అటవి ప్రాంతంలో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవితాలలో వెలుగు నింపేందుకు తమ సంస్థ పని చేస్తున్నదని స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఉదయ్, అర్చన తెలిపారు. సోమవారం మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామ పంచాయతీలో గల చెంచులు నివసించే ఎర్రపెంటలో స్ట్రీట్ కాజ్ ఆధ్వర్యంలో 20 స్ట్రీట్ లైట్లు, 2 సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం విద్యార్థులతో స్ట్రీట్ కాజ ఆవిర్భవించిందన్నారు. ప్రభుత్వం పట్టించుకోని గిరిజన సమాజానికి సహాయం చేయాలనే సంకల్పంతో ట్రైబల్ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగిందన్నారు. నల్లమల అటవి ప్రాంతంలోని ఎర్రపెంటలో సర్వే నిర్వహించగా ప్రధానంగా వీధిదీపాలు లేకపోవడంతో చెంచు గిరిజనులు అనేక ఇబ బ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించామన్నారు. దట్టమైన నల్లమల అడవుల మధ్య ఉన్న ఎర్రపెంటలో చీకట్లో మగ్గుతున్న చెంచులు, అడవి జంతువుల బారిన పడే ప్రమాదం ఉందని రాత్రి సమయాల్లో వెలుతురు లేకపోవడంతో గ్రామస్తులు తమ దైనందిన కార్యకలాపాలకు ఆటంకం కలుగుతున్నదని వాటిని నివారించడానికి తమ సంస్థ రోషిని కార్యక్రమం చేపట్టి వీధి దీపాలు, సోలార్ లైట్లు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సోలార్ లైట్లు పవర్ కట్ సమయాల్లో కూడా పని చేస్తాయని చెప్పారు. వెలుగు వీధుల్లోనే కాదు చెంచుల జీవితాల్లో కూడా వెలుగు నింపేందుకు తమ సంస్థ చెంచులకు అండగా నిలుస్తూ భవిష్యత్తు ప్రణాళిక రూపొందించిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కమ్మ సన్నయ్య, కోనే సంస్థ సిబ బ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి..

వనపర్తి టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాలలో పని చేస్తున్న ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎంబి.గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.రవి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్స్ ఎవరైనా వ్యక్తి గాయపడినప్పుడు తీవ్రమైన అనారోగ్యానికి గురైనప్పుడు రోగిని డాక్టర్ వద్దకు వెళ్లేలోపు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఆర్ఎంపీలు కేవలం కాలిన గాయాలకు, ఓఆర్ఎస్ ద్రావణం త్రగాంచడం, పాములు, తేలు, కుక్కలు కరచినప్పుడు, జ్వరం, దగ్గు, జలుబు, విరోచనాలకు, హానికరమైన రసాయనాలు సేవించినప్పుడు, ఫిట్స్ వచ్చినప్పుడు, నీటిలో మునిగినప్పుడు మాత్రమే ఆర్ఎంపీ లు ప్రథమ చికిత్స చేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి యాంటిబయోటిక్స్ మందులు ప్రెస్క్రైబ్ చేయకూడదని, స్టెరాయడ్స్, మందులు, ఇంజక్షన్లు ఇవ్వకూడదని అన్నారు. డాక్టర్ ప్రెస్క్రైబ్ లేకుండా సెలైన్ బాటిల్స్ పెట్టకూడదని తెలిపారు. ఆర్ఎంపీ వైద్యులు స్టెతస్కోప్, బీపీ ఆపరేటర్స్ ఉపయోగించకూడదని సూచించారు. కాన్సులు చేయకూడదని, పేషెంట్ ను ల్యాబ్ టెస్టులు, స్కానింగ్ కు పంపకూడదని ఆర్ఎంపీ వైద్యులకు పలు సచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఇస్మాయిల్, బల్లు మధు, హెచ్ఈ నరసింహారావు, పీఎమ్‌పీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనందరావు, కోశాధికారి విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యశాఖ అధికారి డా.రవిశంకర్

ఆసరా పెన్షన్లు పంపిణీ

కెటిదొడ్డి, అక్టోబరు 10 ప్రభాతవార్త : కెటిదొడ్డి మండల కేంద్రంలో నందిన్నె గ్రామం పోస్టాఫీసులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు ఉరుకుందు చేతుల మీదుగా కెటిదొడ్డి గ్రామస్తులకు కొత్తగా వచ్చిన ఆసరా పెన్షన్, వితంతువు, వృద్ధులకు, వికలాంగులకు 60 మందికి అందజేయడం జరిగింది. కొత్త పింఛన్ల డబ్బులు ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెటిదొడ్డి ఎంపిటిసి భీమయ్య, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యుగందర్‌గౌడ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు అందజేస్తున్న దృశ్యం

భైరాపూర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రొసిడింగ్ అందించిన ఎమ్మెల్యే

వెల్దండ, అక్టోబర్10, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టు మీదుగా ఉధృతంగా నీరు పారుతుండటంతో కల్వర్టు క్రింద గూనలు వరద తాకిడికి కొట్టుకొనిపోయాయి. నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రూ.9కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రొసిడింగ్ కాపీని సర్పంచ్ దార్లకుమార్‌కు అందించారు. గ్రామ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్యతో పాటు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వెల్దండ, అక్టోబర్10, ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని గొల్లాని పల్లి గ్రామానికి చెందిన నాగోజీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని సోమవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జగన్, కొండల్‌లు పరామర్శించి మృతుని కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్ర మంలో ఫౌండేషన్ సభ్యులు రాహుల్, బాలాజీ, కృష్ణయ్య, నాగేష్ తదితరులు ఉన్నారు.

ఉమామహేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు

అచ్చంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త : అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ ఉమామహే శ్వర దేవస్థానంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందని దేవస్థాన పాలక మండలి చైర్మన్ కందూరి సుధాకర్, ఈఓ శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ నేటి వరకు దాదాపు 7 నెలల 21 రోజులకు గల హుండీ ఆదాయాన్ని లెక్కించడం జరిగిందన్నారు. హుండీ లెక్కింపుకు పరిశీ లకురాలుగా దేవస్థాన ఇన్స్ పెక్టర్ వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. మొత్తం హుండీ ఆదాయం 12 లక్షల 31 వేల 120 రూపాయలు రావడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, అధికారులు, ట్రస్టు బోర్డు మెంబర్లు, పోలీస్ సిబ బ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు వాగ్దేవి విద్యార్థిని

మహబూబ్‌నగర్ టౌన్ అక్టోబర్ 10 ప్రభాతవార్త: నవంబర్ 2 నుండి 6వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన వాగ్దేవీ జూనియర్ కళాశాల విద్యార్థిని సాయిలక్ష్మి ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయిన విద్యార్థిని సాయిలక్ష్మిని వాగ్దేవీ జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్‌రెడ్డి సోమవారం కళాశాలలో అభినందించారు.

దొడగుంటపల్లి, పెద్దమందడి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

పెద్దమందడి,అక్టోబర్ 10 ప్రభాతవార్త: సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడగుం టపల్లి ఊర చెరువు తెగి నష్టపోయిన పంట లను చెరువును సీపీఎం జిల్లా బృందం పరిశీ లించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ మాట్లాడుతూ ఊర చెరువు తెగిపోవడం వల్ల చెరువు కింద ఉన్న వరి వేసుకున్న రెండు గ్రామాలకు చెం దిన రైతులు దాదాపు కొన్ని ఎకరాలు నష్టపో వడం జరిగింది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతులను ఆదు కోవాలని వారు డిమాండ్ చేశారు. చెరువు కట్ట మరమ్మత్తులను వెంటనే ప్రారంభించాలని వారు అక్కడికి వచ్చిన ఇరిగేషన్ ఎస్ఈ ఇతర అధికారులకు విన్నవించడం జరిగింది. వారు స్పందించి వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్‌రెడ్డి,జిల్లాకమిటీ సభ్యులు దేవేందర్,రైతు సంఘం జిల్లాఉపాధ్యక్షుడు పరమేశ్వరచా రి, రైతులు నారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమాధులకు రక్షణ కరువు

చిన్నచింతకుంట,అక్టోబరు 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వంతెనతో పాటు చెక్‌డ్యాం, మద్దూరు, గ్రామ సమీపంలోని ఊకచ ట్టు డ్యాం, మద్దూరు గ్రామ సమీపం లోని ఊకచెట్టు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం వద్ద ప్రహరీ గోడలు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ఇటీవల కురిసిన అకాల వర్షాలకు భారీగా వరదనీరు వాగులోకి చేరుకోవడంతో సమీపంలోని దళితుల సమాధుల నుంచి శవాలు నీటిలో కొట్టుకుపో యాయని బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి మద్దూరు సంతోష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మద్దూరులోని దళితుల సమాధులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ కాసులకు కక్కుర్తిపడి ఇష్టారాజ్యంగా చెక్ డ్యాంలను నిర్మించారే తప్ప డ్యాం వద్ద ప్రహరీగోడ నిర్మించక పోవడం వల్ల దళితులు, బిసిలకు చెందిన పూర్వీకుల సమాధులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే,సంబంధిత అధికారులకు ప్రహరీగోడ నిర్మించి బిసి, దళితుల సమాధులను కాపాడాలని పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డా య్యంల వద్ద ప్రహరీ గోడలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

తహసిల్దార్ కార్యాలయాన్ని విఆర్ఎలు దిగ్బంధం

చిన్నచింతకుంట,అక్టోబరు 10 ప్రభాతవార్త : విఆర్ఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 78 రోజులకు చేరుకుంది. విఆర్ఎల రాష్ట్ర కమిటి పిలుపు మేరకు విఆర్ఎలు తహసిల్దార్ కార్యాలయాన్ని మూసివేసి ధర్నా చేపట్టారు. విఆర్ఎలకు పేస్కేల్‌తో పాటు అర్హులైన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించాలని, విఆర్ఎలు మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లతో సమ్మె చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు రాములు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే అంత వరకు సమ్మె కొనసాగిస్తామని ఈ ఉద్యమాన్ని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ సువర్ణరాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాలో విఆర్ఎలు దేశన్న, భీమన్న, నాగరాజు, శ్యాం, రాజేశ్వరి, చంద్రన్న, సుల్తానా పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించారు... గుంతలు మరిచారు

చిన్నచింతకుంట,అక్టోబరు 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని లాల్‌కోట గ్రామం నుంచి మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామానికి బిటిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డుపై డస్ట్ చల్లి రెండు నెలలుపైగా కావస్తున్నా ఇప్పటికి బిటి రోడ్డు పనులు ముందుకు సాగడం లేదని లాల్‌కోట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాల్‌కోట బస్టాండ్ వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టి రెండు నెలలు కావస్తున్నా కల్వర్టు వద్ద తీసిన గుంతలను పూడ్చకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరద నీటితో నిండిపోవడంతో నిత్యం కల్ వర్టు మీదుగా తమ వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారు. రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లే రైతులు అదుపుతప్పి నీటి గుంతలో పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే కల్వర్టు వద్ద గుంతలను పూడ్చకుండా వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నా రు. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డు కాంట్రాక్టర్ చేత గుంతలను పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

కరెంటు షాక్‌తో యువకుడు మృతి

కృష్ణ,అక్టోబరు 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గుడెబల్లూరు గ్రామానికి చెందిన బాలు (35) అనే యువకుడు ఉదయం టైరోడ్ దగ్గర పొలంలో కరెంటు షాక్‌తో మృతి చెందాడు. సోమవారం పొలం దగ్గర తను లీజుకు తీసుకున్న పొలానికి నీళ్లు పారపెట్టడానికి వెళ్లగా కరెంట్ త్రీఫేస్ లేకపోవడంతో అక్కడే ఉండే ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా అందులో ఫీజు ఎగిరిపోయిందని గమనించి ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్‌చేసి ఆ ఫీజును సరిచేసే క్రమంలో పక్కనే ఉన్న మరొక ట్రాన్స్‌ఫార్మర్ ఆన్‌లో ఉండడం గమనించక మృతుని ఎడమకాలుకు ట్రాన్స్‌ఫార్మర్ తీగ తగలడంతో ఎలక్ట్రిక్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని తన భార్య అపర్ణ పోలీస్ ఫిర్యాదు మేరకు మృతిని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.

మృతుడు బాలు (ఫైల్)

ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త : అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని 15 సూత్రాల అమలు కార్యక్రమం జిల్లా స్థాయి కమిటి సభ్యులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు అధ్యక్షతన పాత విడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమం అమలు జిల్లాస్థాయి కమిటిలో విద్య, ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్, పెన్షన్లు తదితర అంశాలలో మైనార్టీలందరికి పూర్తిగా ఈ పథకం ఉద్దేశం నెరవేరేలా అమలు చేయాలని కోరారు. మైనార్టీ విద్యా సంస్థలలో ల్యాబులలో పరికరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వైద్య సేవలు ఏర్పాటు చేయాలని, కళాశాలలు ఇతర పాఠశాలలను 15 సూత్రాల కార్యక్రమం అమలు సభ్యులు సందరి శించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి ఓవర్సీస్ విద్యానిధి కింద ఎక్కువ మంది విద్యార్థులకు విదేశీ విద్యనభ్యసించే అవకాశం కల్పించాలని పలువురు సభ్యులు కోరారు. కాగా ఈ సమావేశంలో విద్య, ఐసిడిఎస్, గృహ నిర్మాణం, అంగన్‌వాడి, మైనార్టీ సంక్షేమం, ఎస్‌జెఎస్ఆర్‌వై, స్వయం సహాయక మహిళా సంఘాల, ఆసరా

విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కె. సీతారామారావు

పెన్షన్లు, పోలీస్ శాఖ ద్వారా మైనార్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మాట్లాడుతూ 15 సూత్రాల అమలు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని వివరాలను ఎప్పటికప్పుడు కమిటి సభ్యులకు తెలియజేయాలని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన జిల్లా వక్ఫ్ సమన్వయ కమిటి సమావేశంలో అధ్యక్షులు అన్వర్‌పాషా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంతో పాటు, గ్రామీణ ప్రాంతాలలోని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని, బహిరంగంగా ఉండే వక్ఫ్ ఆస్తులకు కంచె ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్మశాన వాటికలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మరో సభ్యురాలు నజీమున్నిసా బేగం మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులకు సంబంధించి వివిధ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివరాలను సమర్పించాలని కోరారు. వక్ఫ్ ఆస్తుల పూర్తి వివరాలతో ఒక కాపీని సభ్యులకు ఇవ్వాలని, అదేవిధంగా కోర్టు కేసులకు సంబంధించిన సమాచారాన్ని కూడా సభ్యులకు అందజేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామరావు అధికారులను ఆదేశించారు. 15 సూత్రాల కార్యక్రమం కమిటి, వక్ఫ్ కమిటి సభ్యులు అన్వర్‌భాషా, శామ్యుల్ విక్టర్,సయ్యద్ సుల్తాన్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అన్వర్‌పాషా, దివిటిపల్లి సర్పంచ్ జరీనాబేగం, నాజర్‌బిన్, నజీమున్నిసాబేగం, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి, ఆర్డీఓ అనిల్‌కుమార్, డీఎస్పీ మహేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 10 ప్రభాతవార్త : గుజరా త్‌లో నిర్వహించిన 36వ జాతీయ క్రీడలలో జిల్లా తరపున పాల్గొ ని గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అభినందించారు. సోమవారం ఆయన గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులకు రెవెన్యూ సమావేశ మందిరంలో మెడ ల్స్‌ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గతనెల 28 నుండి ఈనెల 12 వరకు గుజరాత్‌లో నిర్వహి స్తున్న 36వ జాతీయ క్రీడలలో జిల్లా తరపున పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తు లో మరింత మంది క్రీడాకారులు జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. 36వ జాతీయ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందిం చారు. కాగా గుజరాత్‌లో నిర్వహించిన 36వ జాతీయ క్రీడల్లో బాస్కెట్ బాల్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన కె జ్యోతిని, పురుషుల నెట్‌బాల్ పోటీలలో సిల్వర్ మెడల్స్ సాధించిన బి. విక్రమ్, ఆదిత్యరెడ్డి, సయ్యద్ అంజద్ అలీ, సోహెబ్ అర్బజ్‌ఖాన్, మహ్మద్ ఇస్మాయిల్‌లను జిల్లా కలెక్టర్ మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు. అంతేకాక మహిళల నెట్‌బాల్ విభాగంలో జిల్లా తరపున పాల్గొన్న ముస్కాన్‌బేగం, ఆర్. స్రవంతి, అరుణలను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. కాగా పురుషుల నెట్‌బాల్ టీం తరపున ఎం. రామ్మోహన్‌గౌడ్ కోచ్‌గా వ్యవహరించగా, మహిళల నెట్‌బాల్ టీం తరపున స్వప్న కోచ్‌గా రాణిగౌడ్లు, టీమ్ మేనేజర్లుగా వ్యవహరించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాస్, నెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఖాజాఖాన్లు, గుజరాత్ బృందంలో అధికారులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీఓ అనిల్‌కుమార్, డిఆర్‌డిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ జ్యోతి,జిల్లా అధికారులు క్రీడాకారులను అభినందించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చదివించాలి: కలెక్టర్ కోయ హర్ష

సంతకాల సేకరణలో భాగంగా సంతకం చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

సంతకం చేస్తున్న జిల్లా కలెక్టర్

నారాయణపేట,అక్టోబరు 10 ప్రభాతవార్త : అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చదివించి వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిషన్ వాత్సల్య జిల్లా బాలల పరిరక్షణ విభాగం నారాయణపేట వారి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఇది మా సమయం, మా హక్కులు, మా భవిష్యత్తు అనే అంశంపై సంతకాల సేకరణ నిర్వహించగా జిల్లా కలెక్టర్ మొదటి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు చాలా శక్తివంతులని, వారికి అవకాశం ఇచ్చిన ప్రతి రంగంలో పురుషులతో సమానంగా పోటీపడి విజయాలు సాధిస్తున్నారన్నారు. అమ్మాయిలకు తమ తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా ఆదరించి సమాన విద్య సమాన హక్కులు కల్పించాలన్నారు. కుటుంబం బాగుపడాలంటే అందులో మహిళా విద్యావంతురాలై ఉండాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ, జిల్లా సంక్షేమ అధికారిణి వేణుగోపాల్, జిల్లా అధికారులు కలెక్టరేట్‌కు వచ్చిన సందర్శకులు వందకు పైగా సంతకాలు చేసి మహిళలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

స్థిరమైన రేపటి కోసం లింగ సమానత్వం పాటించాలి

నాగర్‌కర్నూల్ రూరల్,అక్టోబరు 10 ప్రభాతవార్త : స్థిరమైన రేపటి కోసం మనమంతా లింగ సమానత్వం పాటించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ లింగ సమానత్వం క్యాంపెయిన్‌పై సంతకం చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందని, కెసిఆర్ కిట్ ద్వారా మాతా, శిశు మరణాల నిష్పత్తి తగ్గిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 7 రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, అందులో భాగంగా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లింగ సమానత్వంపై అవగాహన కల్పించే దిశగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా పెంచాలని, వారికి మెరుగైన విద్య, పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ కోరారు. లింగ సమానత్వంపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినత్సోవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మహిళా అధికారులకు, సిబ్బందికి, మహిళలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లింగ సమానత్వం క్యాంపెయిన్‌పై సంతకం చేస్తున్న జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

పామిరెడ్డిపల్లిలో సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అమరచింత,అక్టోబర్ 10 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత మార్చి నెలలో వనపర్తి సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.20లక్షలు గ్రామానికి మంజూరు కావడంతో గ్రామంలో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి పని చేసే వ్యక్తులమని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు పార్టీలకతీతంగా సహకరించాలని ఆయన కోరారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్ రెడ్డి పామిరెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ పడతా ముళ్లమల్ల బాలయ్య ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే చిట్టె రామ్మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఉపసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఉపసర్పంచ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి వారిని సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పావని వెంకటరెడ్డి, జడ్పీటీసీ మార్క్ సరోజ వెంకటయ్య,, మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎస్ఏ రాజు, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం గౌడ్, కౌన్సిలర్ రాజ్ కుమార్, రఫి, జింక రవి, డిప్యూటీ శ్రీనివాసరావు, ఏఈ ధర్మరాజు, ప్రభాకర్, ప్రవీణ్, ఏబీ నిసార్, దిలీప్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం దిగ్బంధం చేసిన విఆర్ఎలు

కెటిదొడ్డి,అక్టోబరు 10 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎ-జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మె 78వ రోజు సందర్భంగా అన్ని జిల్లాలలో అన్ని మండల కేంద్రాలలో ఉదయం 10 గం.ల నుండి 12 గం.ల వరకు కెటిదొడ్డి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎలు దిగ్బందం చేసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి షరతులకు పోకుండా సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేనిచో సమ్మె ఇంకా ఉధృతం చేసి ఇందిరాపార్కు వద్ద ఆవరణ దీక్షలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల విఆర్ఎ అధ్యక్షులు నర్సింహులు, ఖాసిం, కొండన్న, నాగేంద్ర, వివిధ గ్రామాల విఆర్ఎలు పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ సమావేశంలో గందరగోళం

పోలీస్టేషన్‌కు చేరిన పంచాయితీ

మహబూబ్‌నగర్,అక్టోబర్,10,ప్రభాతవార్త:మహబూబ్‌నగర్ పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశం గందరగోళంగా మారింది.ఈ సమావేశానికి మహిళలు తక్కువ సంఖ్యలో రవాడంపై మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులరాలు సునితరెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు బెక్కరి అనితల మధ్య వాగ్వవాదం చిలికి చిలికి పెద్దగా మారింది. దింతో అక్కడే ఉన్న కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకలు కలుగజేసుకోవడంతో ఈ పంచాయితీ పట్టణంలోని పోలీస్టేషన్‌కు చేరింది.రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహిళ కాంగ్రెస్ నాయకుల సమవేశంలో పురుషులు వచ్చి జోక్యం చేసుకుని అవమానం చేసే విధంగా వ్యవహరించడం జరిగిందని,గుర్తు తెలియని వ్యక్తులు గంధరగోళం సృష్టించడంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సునితరెడ్డి తెలిపారు.జిల్లా డిసిసి అధ్యక్షులు చర్యలు తీసుకుని మహిళలకు క్షమాపణ చెప్పిస్తే పెట్టిన కేసును విరమించుకుంటామని తెలిపారు.జిల్లాలోని మహిళ సమస్యలపై మాట్లాడే విధంగా మహిళ నాయకత్వం లేకపోతే మహిళలకున్న సమస్యలను ఎలా పరిష్కరిస్తామని ప్రశ్నించారు.జిల్లాలో పార్టీ ప్రజల పక్షాణ పోరాటం చేయక పోతే పార్టీకి ప్రజల మనుగడ కనిపించకుండా పోతుందన్నారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్,ఎస్‌పిల హెచ్చరిక

మహబూబ్‌నగర్,అక్టోబర్,10,ప్రభాతవార్త:జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి.ఈ వర్షపు నీటి వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు,ఎస్‌పి ఆర్ వెంకటేశ్వర్లు అధికారులను అదేశించారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను సోమవారం సాయంత్రం జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో కలెక్టర్,ఎస్‌పి, అదనపు కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్‌లు పరిశీలించారు.వరద నీటితో ప్రజలకు ఇబ్బందులు నిరంతరం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేశించారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి మొహమ్మద్ ఉమర్

నారాయణపేట,అక్టోబరు 10 ప్రభాతవార్త : మానసిక రోగులు, మానసిక వైకల్యం ఉన్న వారు తమ వైకల్యాన్ని బాగు చేయించుకునేందుకు చట్టం హక్కులు కల్పించిందని ప్రిన్సిపల్ జూనియర్ సివి ల్ జడ్జి మొహమ్మద్ ఉమర్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం నారాయణపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గ్రౌండ్)లో మండల లీగల్ సర్వీసెస్ అథా రిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పా టు చేయగా జూనియర్ సివిల్ జడ్జి పాల్గొని విద్యా ర్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, చిన్న తప్పు వల్ల జీవితం నాశనమైపోతుందన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని మార్కులు తక్కువ వచ్చాయని, పరీక్షల్లో ఫెయిల్ అ య్యామని క్షణికావేశానికి గురై అఘాయిత్యం చేసుకోవద్దని, మార్కుల కంటే జీవితం ఎంతో గొప్పదని హితవు పలికారు. చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సూచించారు. పోక్సో యాక్ట్ గురించి వివరించారు. చదువుతోపాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని తెలియ జేశారు. కార్ యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, హైస్కూల్ ఇంఛార్జి ప్రధానో పాధ్యాయుడు యూనిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.